విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 3, జనవరి -2025 4 పేజీలు

ఉదయపూర్ (రాజస్థాన్) ఎన్‌సిసి క్యాంపుకు ప్రకాశం విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఈనెల నాలుగవ తేదీ రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో ప్రారంభం కానున్న ఎన్.సి.సి డైరెక్టరేట్ క్యాంపుకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని ప్రియంవద ఎంపిక కావడం హర్ష నీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రా ల నుండి 150 మందిని ఎంపిక చేశారు. ఇందులో 34(ఏ) బెటాలియన్‌లో ఉన్న 9 కళాశాలల నుండి ఇద్దరు అమ్మాయిలు ఎంపిక కాగా ఒకరు తమ కాలేజీకి చెందిన అమ్మాయి కావడం విశేషమని ఎన్.సి.సి కన్వీనర్ ఎస్.ఎస్.మీరావలి పేర్కొన్నారు. కాలేజీ యాజమాన్యం ఎన్.సి.సి నిర్వహణకు ఇస్తున్న ప్రోత్సాహం రైఫిల్ ఫైరింగ్,ట్రెక్కింగ్ తదితర పలు రంగాల్లో ప్రకాశం విద్యార్థులు రాణిస్తున్నారని ఎన్.సి.సి కోచ్ హిమామ్, సంతోష్ లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉదయపూర్

క్యాంపుకు ఎంపికైన ప్రియంవదను ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ అభినందించారు.

చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం,2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు, పముజల దశరథ రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పముజల దశరథ రామ య్య మాట్లాడుతూ, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, చేనేత కార్మికుల హక్కుల సాధనకై ఎంతో శ్రమించి వారి హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. అదే తరుణంలో రానన్న రోజుల్లో కూడా ఇదే తరహాలో పనిచేస్తుందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పముజల హరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్టించుకోవడంలేదని వారికి సరైన జీవన ఉపాధి లేక వలస వెళ్లి కూలి పనులు చేసుకుని బ్రతికే స్థితికి దిగజార్చారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పం దించి చేనేత కార్మికునికి అండగా ఉండి ప్రభుత్వం వైపు నుండి

2

బీపీసీఎల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయ పట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగాగురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుధీర్ఘంగా చర్చిం చింది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో 96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుం దని ఆయన తెలిపారు. తాను ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకార ణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక చొరవబీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు. అలాగే రామాయపట్నం వద్ద కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో

సక్సెస్ అయ్యారు. సీఎం చంద్రబాబు ని కలిశారు. అలాగే బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సీఎం చంద్రబాబు ఆశీసులు, అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో నెల్లూరు జిల్లాకు బీఎ సీఎల్ ప్లాంట్‌ను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాధించారు. జిల్లా అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపీ వేమిరెడ్డి జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు ఈఎస్ఐసీ హాస్పిటల్‌కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్‌కు నిధుల

2

సచివాలయ విధుల్లో మెరుగైన పనితీరును కనబరచండి :కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నగరపాలక సంస్థ పరిధి లోని అన్ని సచివాలయాల్లో విధుల నిర్వహణలో పౌర సేవలకు సంబంధించి మెరుగైన పనితీరును కార్య దర్శులు ప్రదర్శించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశిం చారు. స్థానిక 12/1 మేకల వారి తోట, 2/2 నేతాజీ నగర్ సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని టిడ్కో గృహ లబ్ధిదారులను గృహ ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో నిర్వాహకులకు అన్ని ప్రాంతాల్లోని గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. టిడ్కో గృహ సము దాయాలకు ప్రత్యేకంగా సచివాలయాలను కేటాయించి అక్కడి ప్రజలకు సంబంధించిన అన్ని పౌరసేవల కార్య క్రమాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. కార్యదర్శులు అందరూ సమన్వయంతో పాల్గొ నాలని ఆదేశించారు. 12/1 సచివాలయ శానిటేషన్ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున షోకాజ్ నోటీసు జారీ చేయమని ఆదేశించారు.

ఎమ్మెల్యే "కావ్య" సొంత నిధులతో కొండేపి డ్రైన్ పూడికతీత పనులు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఓ ప్రక్క కావలి నియో జకవర్గం అభివృద్ధితో పాటు మరోపక్క అన్నదాతల సమస్యలను తీరుస్తూ రైతంగానికి అండగా నిలుస్తున్నారు. ఇటీవల తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షానికి కొండేపి డ్రైన్ పూడి పోవడం వల్ల పారుదల నీరు ఓవర్ ఫ్లడ్ అయ్యి జువ్విగుంటపాలెంలో సుమారు 500 ఎకరాలకు పైనే పంట పొలాలు నీట మునిగిపోవడం జరిగింది. దీంతో కొండేపి డ్రైన్ ఆయకట్టు ప్రజలకు భారీగా పంట నష్టం జరిగింది. తుఫాను విపత్తు వల్ల సంభవించిన నీరు కొండేపి డ్రైన్ లో పూడిక తీయకపోవడంతో ఫ్లడ్ అయినా నీరు పోవడానికి వీలు లేకపోవడంతో ఆ నీరు పంట పొలాలులోకి చేరడంతో పంటలు నీట మునిగాయి. దీంతో దిక్కుతోచని ఆ ఆయకట్టు రైతాంగం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆశ్రయించి తమ కన్నీటి గోడును వినిపించారు. రైతులకు వచ్చిన సమస్యను అర్థం చేసుకొని ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన కొండేపి డ్రైన్ కాలువ పూడిక తీత పనులను తన సొంత నిధులతో పూడిక తీత పనులు చేపట్టారు. గురువారం జువ్విగుంట పాలెం రైతంగం ఎమ్మెల్యే సహకారంతో జెసిబి తీసుకుని వచ్చి కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. దీంతో పంట పొలాల్లో ఉన్న నీరును కాలువ ద్వారా బయటకు పంపించారు. కొండేపి డ్రైన్ కాలువ ఆయకట్టు చివరి పంట పొలాల వరకు నీరు పారెందుకు వెలుసుబాటు కలగడంతో రైతంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతుల గోడును విన్న వెంటనే తక్షణం స్పందించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి ఆయకట్టు రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఆయకట్టు చివరి పంట పొలాలను పండించుకునేందుకు అవకాశం కలిగింది. రైతన్నలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే చేసిన సహకారమే అందుకు సాక్ష్యంగా నిలబడింది.

వైకుంఠ ఏకాదశికి ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష కోరారు. ఈనెల 10 న వైకుంఠ ఏకాదశిపర్వదిన సందర్భంగారంగనాయకుల పేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు గురించి దేవాలయ ఆవరణలో గురువారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపా లతో అలంకరించ వలసిందిగా,దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధి కారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగావిద్యుత్ శాఖ అధికా రులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల నియంత్రణకు,అలాగే క్రౌడ్మేనేజ్మెంట్ కుతగినంత పోలీస్సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మహిళా పోలీసులను నియ మించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగాఆహ్వాన పత్రిక నుఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి,దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, పోలీస్ సీఐ అన్వర్,స్థానిక నాయకులుశ్రీనివాసులుతదితరులుపాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమా నిర్వహించి. ప్రభుత్వ మెడలు వంచైనా సరే వారి చేత పని చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పముజల వనజాక్షమ్మ, గౌరవ అధ్యక్షులు చల్లా నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య, కార్యవర్గ సభ్యులు, నారాయణ ,రాజశేఖర్, లక్ష్మీనరసయ్య, అప్పారావు ,పులి జనార్ధన్, మన్నెంరాంబాబు, జక్కల వెంకటసుబ్బయ్య, కండి శివయ్య ,శేషయ్యతదితరులు పాల్గొన్నారు.

బీపీసీఎల్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేయించం, మిథానిపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన.. జిల్లా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. వివిధ వివిధ ప్రాజెక్టులు జిల్లాకు తెచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజాసేవే పరమార్థంగా రాజకీయాల్లోకొత్త ఒరవడి తెస్తున్నారు. ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా 96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్‌తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది. పరిశ్రమ నిర్మాణ సమయంలోనే దాదాపు 1 లక్ష మందికి ఉపాధి లభించనుండటం సాధారణ విషయం కాదు. జిల్లా సమగ్రాభివృద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపీ వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

5న అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభ :నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభను ఈనెల 5వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభకు సంబంధించి టిడిపి ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జిలు, అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బెజవాడ గోపాల్ రెడ్డి విగ్రహం దగ్గర నుంచి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి డివిజన్ నుంచి టిడిపి నేతలు కార్యకర్తలు అందరూ అబ్దుల్ అజీజ్ సన్మాన సభలో పాల్గొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు, జన్నీ రమణయ్య పలువురు క్లస్టర్ ఇంచార్జిలు , పలువురు కార్పొరేటర్లు టిడిపి నేతలు పాల్గొన్నారులి

కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 11వ డివిజన్ రాంజీ నగర్ ట్రాన్స్ఫరం పాయింట్ వద్ద వున్న చెత్తను తొలగించనందున సంబంధిత శానిటేషన్ కార్యదర్శికి షోకాజు నోటీసు ఇవ్వమని ఆదేశించారు.ఎవరికైతే మూడు షోకాజు నోటీసుల జారీచేసిన పిదప సంబంధిత ఉద్యోగిని సస్పెండ్ చేస్తానని తెలియజేశారు.ప్రతిరోజు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తాను.ప్రతి పాయింట్లు వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయమని ఇప్పటికే అదేశించినట్లు తెలిపారు. శానిటరీ కార్యదర్సులు మీ సచివాలయ పరిధి లోని శానిటేషన్ పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరిగేలాచర్యలు తీసుకోమనిహెచ్చరించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది ద్వారా పర్యవేక్షించిన పిదప తక్షణ చర్యలకు సంబంధితఅధికారులకు తెలియచేసి సమస్యలను పూర్తిచేయండి. ట్రాక్టర్, ఇతర వాహనముల ద్వారా వాహనాలు ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాతీయ సంతాప దినాలు పురస్కరించుకొని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు నాయకులు నివాళులర్పించారు. దేశ ఆర్థిక పటిష్టతకు మన్మోహన్ సింగ్ విప్లవాత్మక నిర్ణయాలు దోహదపడ్డాయని ఆ అభివృద్ధి ఫలాలుఅందరూ నేడు పొందుకుంటున్నారని చేవూరు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం మొదలు పారిశ్రామికంగా సెజ్‌లు, ఆర్టిఐ, పెన్షన్ పాలసీ, ఆధార్, అందరికీ విద్య లాంటి ఎన్నో అద్భుతమైన పాలసీలను తీసుకుని వచ్చిన మహనీయుడు పేదల పాలిటి పెన్నిధి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆర్.బి.ఐ గవర్నర్గా ఆర్థికవేత్తగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఆర్థిక మంత్రిగా అనేక పదవులను అలంకరించిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ఉపాధ్యక్షుడు ఉడత వెంకట్రావు యాదవ్ తెలిపారు, కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, ఫేయాజ్,బాల సుధాకర్, మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ హుస్సేన్ భాష,గణేష్ బాబు, గ్పౌస్ మొహిద్దిన్, అల్లాద్దీన్,మల్లికార్జున్ రెడ్డి, యుగంధర్, కిషోర్,రూరల్ హుస్సేన్ భాష, శ్రీరాములు, మోహన్,సీతసుబ్బారావు,సుజాత,నసీమ,కొండ సంజయ్,ఫజ్జల్, షన్వాజ్ ,ఇర్ఫాన్,రాజగోపాల్ రెడ్డి, ఖాజా రహంతుల్లా, ప్రసాద్ తిరుపాల్, జగదీష్, నరసాపురం ప్రసాద్,అనిఫ్ ,రాజేష్ రెడ్డి,బద్రి, తదితరులు పాల్గొన్నారు.

కావలి ఒకటవ పట్టణ బీజేపీ అధ్యక్షులుగా మంద కిరణ్ కుమార్

విశాలాంధ్ర -కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు బ్రహ్మానందం అధ్యక్షతన గురువారం భారతీయ జనతా పార్టీ కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులుగా మంద కిరణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రిటర్నింగ్ అధికారులు ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయతగా పనిచేస్తామని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఒకటో పట్టణంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. అధ్యక్ష ఎన్నికకు సహకరించిన బూత్ కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు, క్రియాశీల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా రిటర్నింగ్ అధికారి అంచిపాకు కమల, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు మాధవి రెడ్డి, పాతపాటి రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్, సివిసి సత్యం తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆర్ట్ స్త్రీ షో ప్రారంభం

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : నెల్లూరులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో గురువారం నుంచి ఆర్ట్ స్త్రీ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను అర్బన్ ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు చీతిరాల పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో భారతీయ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆభరణాలు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఐదో తేదీ వరకు ఆర్ట్ స్త్రీ ఆభరణాల ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు. అధునాతన డిజైన్ లలో విస్తృతశ్రేణిలో కీర్తి దిద్దిన సాంప్రదాయ సమకాలీన కళాత్మక వైభవాన్ని ఈ ప్రత్యేక ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. దేశంలోనే పేరుందిన హస్తకళాకారులకే రూపొందించబడిన నగలు ప్రదర్శనలో ఉంచారని ఆమె పేర్కొన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో ఆర్ట్ స్త్రీ జువెలరీ ప్రదర్శిస్తున్నారని నెల్లూరు జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షోరూం హెడ్ షాహిల్, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగుమాటికి వంటేరు వేణుగోపాల్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -కావలి : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి కలసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫలితాలివ్వని జిల్లా ఉపాధి హామీ పథకం : మిడతల రమేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఉపాధి హామీ పథకం జిల్లాలో తగిన ఫలితాలు ఇవ్వడం లేదని రైతుల వద్ద ఉపాధి హామీ కార్మికులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు కలెక్టరేట్లో డిఆర్ఓ ఉదయ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆ మేరకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు ఉదయగిరి నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నారు వాస్తవానికి నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి .జిల్లాలో పలుచోట్ల పనులు చేయకుండానే చేసినట్లు పాత పనులకు మస్టారు వేయడం లాంటి అంశాలు సామాజిక తనిఖీలు లో బట్టబయలయ్యాయి. ఇప్పటికే రాపూర్ కలువాయి సైదాపురం చేజర్ల మండలాలలో సామాజిక తనిఖీలలో అవినీతి జరిగిందని అందుకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు రాపూర్ మండలంలో ఒక గ్రామం నుండి కోటిన్నర లక్షల రూపాయలు అధికారులురికవరీచేశారు. జిల్లాలో రైతులకు గాని ప్రభుత్వం- ప్రైవేటు రంగంలో గాని స్థానిక కార్మికులు అందుబాటులో లేకపోవడంతో బెంగాల్ బీహార్ ఒరిస్సా నుంచి వచ్చిన కార్మికులు చేత జిల్లా వాసులు పనులు చేయించుకుంటున్నారు .ఉపాధి హామీ పథకం నీరు కారకుండా సత్ఫలితాలు ఇచ్చే విధంగా కఠిన చర్యల ద్వారా జిల్లా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని రమేష్ తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. శంకవరం గ్రామంలో మండల సర్వేయర్ అధికార దుర్వినియోగంతో రైతుని ఇబ్బంది పెడుతున్నారు.వింజమూరు మండలం శంకవరం గ్రామంలో 20 సంవత్సరాల క్రితం 1.36 సెంట్ల భూమి దాట్ల విజయభాస్కర్ రెడ్డికి డి ఫామ్ పట్టా ప్రభుత్వం మంజూరు చేసింది.అందులో 20 సంవత్సరాలుగా జామాయిల్ సాగు చేస్తున్నారు. ఆ భూమికి పడమర వైపున ఇతర రైతులకు దారి ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిడితో ఈ పొలం లో సర్వేయర్ రాళ్లు నాటి చట్ట విరుద్ధంగా వ్యవహరించారు.సర్వేయర్ ఇచ్చిన నోటీసులో రైతు పేరు గాని ఆర్ సి నెంబర్ గాని మండల తాసిల్దార్ కార్యాలయంనుండి సంతకాలు లేకుండా రాజకీయ ఒత్తిడితో నోటీస్ జారీ చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డమై.ఈ వైఖరిని బీజేపీ ఖండిస్తుందని సర్వేయర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనిడిఆర్ఓ ఉదయభాస్కర్ కు రమేష్ విజ్ఞప్తి చేశారు.

వేమిరెడ్డి దంపతులకు వంటేరు దంపతుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కావలి :కావలిలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి, వంటేరు ఇందిరమ్మ శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

2016 దివ్యాంగుల చట్టం పై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -కావలి :సామాజికవేత్త మాలకొండ రెడ్డి సమాజంలో దివ్యాంగులు వికాసం సంక్షేమం సాధికారిక కోసం 2016 దివ్యాంగుల చట్టంపై అవగాహన పెంచుకొని జీవితంలో ఎదగాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కావలి పట్టణంలోని పాతూరు లక్ష్మీ ఫిజియో థెరపీ ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగుల సంక్షేమం కొరకు పనిచేస్తున్న సక్షమ్ ఆధ్వర్యంలో 2016 దివ్యాంగుల చట్టంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించినారు మ్ మాలకొండ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు అవమానాలుకు గురికాకుండా నిరాశ నిస్పృహ గురు కాకుండా ధైర్యంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకొని ఉన్నత విద్యను పొంది దివ్యాంగుల రిజర్వేషన్స్ చట్టం ప్రకారం నాలుగు శాతం ఉద్యోగాలు పొంది జీవితంలో ఎదగాలని కోరినారు దివ్యాంగులను ఎవరైనా అవమానించిన చులకనగా చూసిన అలాంటివారికి జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుందని ఈ చట్టం తెలియపరుస్తుందని పేర్కొన్నారు దివ్యాంగులు అన్యాయాలకు గురైనప్పుడు వాళ్ళ హక్కులు సాధన కొరకు లోక్ అదాలతో సేవలను వినియోగించుకొని ఉచిత సలహాలు న్యాయ సహాయము పొంది రక్షణ పొందాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో సక్షమ్ దివ్యాంగుల సంస్థ నాయకులు డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి మ్ వేణుగోపాల్ కృష్ణారావు నాగమణి కే భాస్కర్ తదితరులు పాల్గొని దివ్యాంగులకు వారి హక్కులపై చట్టాలపై అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు చేత సామాజిక కార్యకర్త మాలకొండ రెడ్డిని అభినందనలతో సత్కరించినారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎస్టీయూ చొరవతో 10వ తరగతి మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం మండలంలో పదవ తరగతి చదివే విద్యార్థిని ,విద్యార్థులకు ఎస్టీయూ చొరవతో చిన్నమ్మ పాలెం నివాసి అయిన చల్ల గొలుసు నరసింహ ఆర్థిక సహాయంతో పదవ తరగతి మెటీరియల్ పంపిణీ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులైన మల్లికార్జున మాట్లాడుతూ ఈ మెటీరియల్ను విషయ నిపుణులచే తయారుచేసిందని విద్యార్థులకు మంచి మార్కులు తెచ్చుకోవడానికి ఉపయోగపడుతుందని మాట్లాడారు. మరొక అధికారి రవికుమార్ గారు మాట్లాడుతూ అన్ని 7సబ్జెక్టులకు సంబంధించిన విషయాలను ఒకే పుస్తకంలో ఇవ్వటం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని పాఠశాలకు, పాఠశాల సిబ్బందిక, మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు కమల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్టీయూ మండల శాఖను అభినందించారు. మరొక ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు మాట్లాడుతూ ఈ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక చేయూతనిచ్చిన సల్లగొలుసు నరసింహారావు ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు అశోక్ బాబు, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు రవీంద్ర ,చిన్నయ్య , మండల అధ్యక్షులు కేపీ జాన్సన్ , ముల్లూరు మల్లికార్జున్, సిహెచ్ వి రమణ మూర్తి, పి మనోహర్ ,టి తిరుపాలు, ఎస్కే బ్రహ్మయ్య, శ్యామ్, వెంకారెడ్డి ,గోపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, రమణయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం: తహసీల్దార్ అబ్దుల్ అమీద్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ అబ్దుల్ అమీద్ అన్నారు.గురువారం మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సాధనకు రెవిన్యూ సదస్సులు వేదికలుగా ఉన్నాయని అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యను బట్టి కాలపరిమితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇచ్చినఅర్జీలు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాదు, మండలసర్వేయర్ గోపి రెడ్డి,విఆర్ ఓ,రామయ్య,రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధిక యూరియా అనర్ధదాయకం :ఏఓ హేమంత్ భరత్ కుమార్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని పోలినేని చెరువు, అంక భూపాలపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ అధిక యూరియా విని యోగం అనర్ధ దాయకం అధిక యూరియా వాడటం వల్ల మొక్కల్లో రోగ నిరోధక శక్తి తగ్గి చీడపీడలు ఉద్ధృతి అవ్వటం వాటి నివారించడానికి క్రిమి సంహారిక మందులను వియోగించడం తద్వారా సాగు ఖర్చు పెరగటం జరుగుతుందని అన్నారు.వరిలో అయితే కంకులు వేయని పిలకలు, తిరిగి సకాలంలో పాలు పోసుకోక తాలు గింజలు ఏర్పడటం జరుగుతుందని అన్నారు.ఈ రబీ సీజన్లో సాగు చేసిన ప్రతి పంట ఈ పంట నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు.ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, భీమా చెల్లించి ఉన్న రైతులకు పంట నమోదు ఉంటేనే బీమా అర్హులు అయ్యే అవకాశం ఉంటుందని కనుక ప్రతి రైతు ఈ పంట నమోదును గ్రామంలోని గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులను సంప్రదించి చేయించుకోవలసినదిగా తెలియజేశారు. అనంతరం వరి, మిరప పంట పొలాలను పరిశీలించారు. మిరపలో అధికంగా పై ముడత ఎక్కువగా ఉండటం గమనించడం జరిగింది అలాగే రసం పీల్చే పురుగులు తామర పురుగులు , ఎర్రనల్లి తెల్ల దోమ గమనించారు. దీని నివారణకు రైతులు బులుగు, పసుపు, తెలుపు జిగురటలో ఎకరాకు 30 నుంచి 40 వరకు ఉంచినట్లయితే రసం పీల్చే పురుగుల ఉదృతి బట్టి

పురుగుమందులు పిచ్చికారి చేసుకోవాలి అలాగే వేప నూనె 10,000 పీపీఎం లీటర్ నీటికి 1ఎం ఎల్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సిహెచ్ రవీంద్ర, పి నాగరాజు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దివి శివరాంపై అభిమానం చాటుకున్న తెదేపా నేతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కందుకూరు నియోజకవర్గం పరిధిలోని నలుమూలల గ్రామాల నుండి కందుకూరు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఇంటికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, మహిళలకు , కార్యకర్తలకు, దివి కుటుంబం అభిమా నులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు మాజీ శాసనసభ్యులు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా వారు చేసుకునే పనిలో అభివృద్ధి చెందాలని, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తనను కలిసిన వారికి తెలియజేశారు.

ఎమ్మెల్యే ఇంటూరికి గోచిపాతల మోషే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :నూతన సంవత్సరం సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును బడేవారిపాలెం లోని క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించిన అనంతరం పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్ రావు, కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, కసుకుర్తి నవరత్నం, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం నవీన్, భీమవరం రేషన్ షాపు డీలర్ ఆలూరి ఆనంద్, దూబగుంట గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తలారి రఘువంశీ, భీమవరం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆలూరి రాజశేఖర్, ఆలూరి ఆశీర్వాదం, ఆలూరి ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

మనుబోలు పోలీసులకు యూనిఫామ్ అందజేసిన టిడిపి యువ నేతలు

విశాలాంధ్ర -మనుబోలు:సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు వీరంపల్లి పంచాయతీ టిడిపి యువ నేతలు మనుబోలు పోలీసులకు 30 యూనిఫాంలు మనుబోలు ఎస్సై రాకేష్కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ను శాలువా బొకేతో సత్కరించారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే చొరవతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయబోతున్నామని యువ నేతలు తెలిపారు. నంబూరు సుమన్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి ఎం వెంకటేష్ యాదవ్, నలగల సునీల్ యాదవ్, ప్రభాకర్ ,మధు యాదవ్ తదితర యువ నేతలు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి సేవలో శ్రీరంగం పీఠాధిపతి పరమకొట్టై చిన్న అన్డువన్ స్వామి

విశాలాంధ్ర-రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రంలోని శ్రీ పెనుశిల లక్ష్మీస్వామి వారి దర్శ నార్థం భావత్తోతములు ఆచార్య పరమకొట్టై చిన్న అన్డువన్ స్వామి శ్రీరంగం పీఠాధిపతి విచ్చేశారు. వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి స్వామి తీర్థ ప్రసాదములు అందజేయడంజరిగిందని ఆలయ ఉప కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికా రి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలియజెసారు.

అభివృద్ధి పనులపై తీర్మానాలు

విశాలాంధ్ర-ఉదయగిరి :గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి పనులపై గ్రామసభ గురువారం జరిగింది. పట్టణంలో అభివృద్ధి పనులకు తీర్మానాలపై చర్చించినట్లు ఈవో అండ్ పిఆర్డి కరిముల్లా తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన సమావేశమును ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గ్రామసభను నిర్వహించి ముఖ్యంగా పంచాయతీ అధికారులు వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల సమక్షంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బ్రాహ్మణక్రాక, కృష్ణాపాడు గ్రామాలలో వరి పైర్ల పరిశీలన

విశాలాంధ్ర- జలదంకి : బ్రాహ్మణక్రాక,కృష్ణ పాడు గ్రామాలలో సాగులో ఉన్న వరి పైరులను వింజమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు రామిరెడ్డి, మండల వ్యవసాయాధికారిణి శైలజలు పరిశీలించారు. నాటిన నెల రోజులకే కేఎన్ఎం1638 వరి రకం వెన్నుతిస్తున్న వైనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ రామిరెడ్డి మాట్లాడుతూ ముదురు నారు నాటడం, వాతావరణం మబ్బులు కమ్మి వర్షం పడుతూ ఉండడం వలన, సాగులో ఉన్న పైరు పిండి పదార్థం తయారు చేసుకోలేక, గిడసపారి తొందరగా ఎన్నుతిస్తుందని అన్నారు. ఈ రకం వరి పంట స్వల్పకాలికం అయినందువలన ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై రైతులు ఆందోళనకు గురి కాకుండా, పొలంలోని నీటిని తీసివేసి, ఒక ఎకరా పొలానికి యూరియా ఒక బస్తావంతున చల్లుకోవాలన్నారు. రెండు రోజుల పాటు పొలాన్ని ఆరనిచ్చి , మూడవరోజు పొలానికి నీరు కట్టాలన్నారు. మరల వారం తరువాత ఇంకొక బస్తా యూరియా, సగం బస్తా పొటాషియం కలిపి పొలంలో చల్లాలన్నారు. ఈ విధంగా చేయడం వలన వచ్చిన ఎన్నులు సమస్య పోయి, కొత్త పిలకలు వచ్చి పంట మామూలుగా పండుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు భాను ప్రకాష్, మేఘన, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బిటిఏ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : బహుజన టీచర్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వలేటివారిపాలెం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి అద్దంకి మల్లికార్జున, శాఖవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిట్యాల చెన్నయ్య గార్లచే గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ క్యాలెండర్ అనేక సామాజిక విషయాలు తోటి సామాజిక ఉద్యమ తత్వవేత్తల ఫోటోల తోటి ప్రచురించడం విజ్ఞానపరంగా చాలా బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమములో బిటిఏ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ సంఘ మహేంద్ర జిల్లా కౌన్సిలర్ మెండావెంకట్రావు మండల శాఖ అధ్యక్షులు వలేటి మాల కొండయ్య ప్రధాన కార్యదర్శి దేపూరి శివన్నారాయణ మండల నాయకులు దార్ల ఆదినారాయణ సవలం సూర్యనారాయణ చల్లా బ్రహ్మయ్య శివన్నారాయణ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలంలోనిప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యా యులకు మరియు ఎస్ఎంసి చైర్మన్లకు గురువారం శిక్షణా కార్యక్ర మం నిర్వహించడంజరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాలలో ఎస్ఎంసి కమిటీల ఏర్పాటు, విధులు, బాధ్యతలు నిర్వహణ బాలల హక్కులు మొదలైన అన్ని విషయా లను చర్చించడంజరిగింది శిక్షణ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా ఎంఈఓ శ్రీనివాసులు వ్యవహరించారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రశంసల భాగస్వామ్యం చాలా అవసరమని వారు పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు పాఠశాల పరిసరాలను పొగాకు రహిత ప్రదేశాలుగానిర్వహించాలని అందుకు నిర్వహించాలని అందుకు ఎస్ఎంసి చైర్మన్,ఎస్ఎంసి సభ్యులు సహకరించాలని పేర్కొన్నారు. పాఠశాలలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోనూ విద్యా కార్యక్రమంలోనూ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ తప్పనిసరిగా భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధికి దోహదపడా లని పిలుపునిచ్చారు ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్ పిలుగా ఆర్ శ్రీనివాసులు,ఎస్ ప్రసాద్ రెడ్డి, శివ సాయి వ్యవహరించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు హాజరైనారు.

వ్యవసాయ సలహాలు పాటించి మేలైన దిగుబడులు సాధించాలి : సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-గుడ్లూరు :మోచర్ల, చేవూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవి కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది,పొలంబడి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమ కార్యక్రమంలో భాగంగా సబ్-కలెక్టర్ కందుకూరు తిరుమని శ్రీపూజ వరి నాట్లు వేయుచున్న పొలాన్ని సందర్శించి వరినాట్లు వేయుచున్న వారితో పాల్గొని స్వయంగా వరినాట్లువేశారు. వ్యసాయాధికారుల సూచనలు సలహాలు పాటించి మేలైన దిగుబడులు సాధించాలని మనవిచేశారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి రవికుమార్ చేవూరు పొలంబడి కార్యక్రమములో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నానో ఎరువు అయినటువంటి నానో యూరియా ఎరువును అలవాటు చేసుకోవడం ఎంతో మంచిది. ఒక బస్తాలో లభించే పోషకాలు అర లీటర్ నానో యూరియా బాటిల్ లో లభ్యమౌతుంది. బస్తాలో నత్రజని లభ్యత 50% కంటే తక్కువగా ఉంటుంది కానీ నానో యూరియాలో లభ్యత 80% వరకు ఉంటుంది. ఇది ద్రవరూపములో ఉంటుంది. ఇది ద్రవ రూపములో ఉంటుంది. అర లీటరు నానో యూరియాను 125 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. యూరియా మోసుకు

వెళ్ళడానికి శ్రమించాలి. లగేజి ఖర్చు ఉంటుంది కానీ అర లీటరు నానో యూరియా బాటిల్ సింపుల్ గా జేబులో పెట్టుకు వెళ్ళవచ్చు. అర లీటరు నానో యూరియాన బాటిల్ 240 రూపాయలు మాత్రమే. ఇది ఇఫ్కో కంపెనీ వారు తయారుచేసి ఉన్నారు. పరిశోదనల్లో ఋజువు చేశారు. కావున యూరియా బస్తాల కొరకు ఎదురుచూడకుండానా నోయూరియా వాడకాన్నిఅలవర్చుకోవాలని మనవి చేశారు. ఈకార్య క్రమంలో ఎస్ .విజయ్ భాస్కర్ డిప్యూటీ తహసీల్దార్, చెన్నకేశవులు వీఆర్వో ఐ /సీ మోచర్ల, గ్రామ ఉద్యాన/వ్యవసాయ సహాయకులు ఝాన్సీ, పి.రఘు, గ్రామనాయకులు, రైతులు పాల్గొన్నారు.

పోలేరమ్మ గుడి దగ్గర చెట్లు నరికిన కాకుమాను నాగేశ్వరావుపై చర్య తీసుకోవాలి :రాళ్లపాడు దళితులు డిమాండ్

విశాలాంధ్ర-గుడ్లూరు : మనదని రాళ్లపాడు గ్రామంలో దళితుల ఆరాధ్య దైవంగా కొలుచుకుంటున్న పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న మూడు వేప చెట్లను నరికి అమ్ముకుంటున్న దార కాని పాడు నివాసి కాకుమాని నాగేశ్వరరావు పై చర్యలు తీసుకోవాలని, ఈరోజు గుడ్లూరు తాసిల్దార్కి రాళ్లపాడు దళితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ, ఊర్లో ఉన్న పోలేరమ్మ గుడి దగ్గరికి మమ్మేలను రానివ్వని కారణంగా, మేము స్వయముగా ఒక గుడి నిర్మించుకొని, గత 25 సంవత్సరాల నుండి పూజలు నిర్వహించుకుంటున్నామని వాళ్లు తెలిపారు.కానీ వారం రోజుల దారకాని పాడు గ్రామానికి చెందిన కాకుమాను నాగేశ్వరరావు, గుడి దగ్గర ఉన్న, మూడు వేప చెట్లను నరికి అమ్ముకున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎందుకు చెట్లు కొట్టారు అని అడిగితే, ఈ చెట్లు నావేనాని , అవసరమైతే ప్రోక్లైన్తో గుడిని కూడా ధ్వంసం చేస్తానని మమ్మల్ని బెదిరించాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాకుమాని నాగేశ్వరావు నుండి మమ్మేలను కాపాడి, మా దైవం పోలేరమ్మ గుడికి రక్షణ కల్పించాలని రాళ్లపాడు దళితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు దళితులు, ఎర్ర జొన్న మాలకొండయ్య, దగ్గుబాటి రమణయ్య, దన్యాసి స్టాలిన్, వీరయ్య, తల తోటి శీను, దగ్గుబాటి మాల్యాద్రి, సుదర్శ హరి, సిపిఎం నాయకులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

విశాలాంధ్ర - కొండాపురం : పుస్తక ప్రియులు ఏటా ఆసక్తిగా ఎదురుచూసే విజయవాడ పుస్తక మహొత్సవం జనవరి 2 నుంచి 12 వరకు జరుగనుంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఈ 35వ పుస్తక మహొత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా పుస్తక ప్రియుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి పుస్తక మహొత్సవం గురించి ఇలా తెలిపారు. జనవరి 2 సాయంత్రం 6 గంటలకు పుస్తక మహొత్సవాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారు. జనవరి 6న పుస్తక ప్రియుల పాదయాత్ర సిద్ధార్థ కళాశాల నుంచి ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వరకు జరుగుతుంది. బుక్ ఫెస్టివల్ ప్రధాన వేదికకు రామోజీరావు సాహిత్య వేదికగా నామకరణం చేశారు. ఈ 11 రోజులపాటు పుస్తక ప్రదర్శనతో పాటు సాహిత్య చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ఆవిష్కరణలు ఉంటాయి. ఈ పుస్తక ప్రదర్శనలో 290కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పుస్తక ప్రియులకు గొప్ప ప్రేరణగా నిలిచే ఈ పుస్తక మహొత్సవంలో పుస్తక ప్రియులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసి అదే కీలక పాత్ర ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల స్థాయి పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్ సభ్యుడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి పాఠశాలల యాజమాన్య కమిటీల పాత్ర కీలక పాత్ర అని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సభ్యులు పాఠశాలలను తరచుగా సందర్శించి మధ్యాహ్న భోజనము, పాఠ శాల శుభ్రత పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలను పరి శీలిస్తూ పాఠశాలల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలన్నారు పాఠశాల యాజమాన్య కమిటీల విధులు బాధ్యతలను ప్రధానో పాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీలకు తెలిపారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్గా రామకృష్ణారెడ్డి, ఫణి కుమార్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 18 అర్జీలు

విశాలాంధ్ర - ముత్తుకూరు :మండలంలోని నార్కెలపల్లి పంచాయతీలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు వివిధ భూ సమస్యలపై 18 అర్జీలు వచ్చినట్టు డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ తెలిపారు. తమ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలని, భూముల రీసర్వే లో తమ భూమి తగ్గిందని అలాంటి అర్జీలు ఎక్కువగా వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు పబ్బారెడ్డి కృష్ణారెడ్డి, భాస్కర్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూముల సమస్యలను పరిష్కరించేందుకై ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే ఈ భూ సమస్యలు ఏర్పడ్డాయని వాటిని పరిష్కరించే మార్గంలో ప్రస్తుత ప్రభుత్వం ఉందని వారు తెలిపారు. ఈ సభలలో ఇచ్చిన అర్జీలకు రసీదులు కూడా ఇచ్చి తదుపరి వాటి పరిష్కారానికి కృషి చేయడం కూడా జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.